ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి

సింగరేణి సీఎండీ బలరాంనాయక్

మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాంనాయక్

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 11: సింగరేణి సంస్థ బొగ్గుతో పాటు, ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ బలరాంనాయక్ తెలిపారు. శుక్రవారం రాత్రి 'ఉజ్వల సింగరేణి– ఉద్యోగుల పాత్ర'పై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చాలా దేశాల్లో బొగ్గును వెలికి తీయడాన్ని నిలిపివేస్తున్నారని, భవిష్యత్‌లో బొగ్గు నిల్వలు అడుగంటే ప్రభావం ఉన్నందున సింగరేణి సంస్థ బొగ్గునే కాకుండా ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎందరో ఉద్యగులు కింది స్థాయి నుంచి వచ్చి సింగరేణిలో ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. సింగరేణి కార్మికులు సంస్థ ఎదిగితేనే మన మనుగడతో పాటు, విలువ ఉంటుందని గుర్తించాలన్నారు. సింగరేణి సంస్థ వందేళ్లకు సరిపడా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సత్తుపల్లి బొగ్గు లారీ లోడింగ్‌లకు సరిపడా బొగ్గు రవాణాకు ఇస్తామని, 40 వేల మొక్కలను అందిస్తామని అన్నారు. జీఎం కార్యాలయాన్ని రెండు, మూడు నెలల్లో పనులు పూర్తి చేసి కార్మికులకు అందుబాటులో ఉండడమే కాకుండా ప్రత్యేకంగా జీఎంను ఇస్తామన్నారు. ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు, పర్యావరణ పరిరక్షణతో పాటు, మొక్కలు ఇవ్వడమే కాకుండా బొగ్గు లోడింగ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. సదస్సులో జీఎం షాలెంరాజు, పీవోలు ప్రహ్లాద్, నర్సింహారావు, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ రజాక్, డాక్టర్ మట్టా దయానంద్, తోట సుజలరాణి, దోమ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు 'నామా' దసరా శుభాకాంక్షలు

ఖమ్మం, అక్టోబర్ 11 : విజయదశమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దసరా పండుగను మన సంస్కృతి, సంప్రదాయాలపరంగా అత్యంత ప్రత్యేకంగా భావిస్తారని, చెడుపై మంచి విజయం సాధించిన చిరస్మరణీయ ఘట్టానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. జమ్మిపూజ, శమిపూజతోపాటు శుభ సూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతన్నారు. దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ కొత్త ఆశలు, నూతన సంకల్పాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి మండల ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, అక్టోబర్ 11: గ్రామాల్లో రాజకీయ నాయకులు ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సుమారు 10 గంటలపాటు నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో ముఖాముఖి అయ్యారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారాల కోసం సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం గ్రామాల ముఖ్య నాయకులతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. తరువాత ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ.. జటిలంగా ఉన్న సమస్యలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లోని సమస్యలను గ్రామ కమిటీల ద్వారా పరిష్కరిస్తామన్నారు. నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'భక్తరామదాసు' డ్రై రన్ విజయవంతం

ఎర్రగడ్డతండా వద్ద ఉన్న భక్త రామదాసు ఎత్తిపోతల పథకం డ్రై రన్‌ను పరిశీలిస్తున్న డీఈ రమేశ్‌రెడ్డి

కూసుమంచి, అక్టోబర్ 11: గత నెల 1న వచ్చిన వరదలతో మునిగిపోయిన భక్తరామదాసు ఎత్తిపోతల పథకంలో 40 రోజులపాటు జరిగిన మరమ్మతు పనులు ఇటీవలే పూర్తయ్యాయి. దీంతో శుక్రవారం నిర్వహించిన డ్రై రన్ విజయవంతమైంది. కూసుమంచి మండలం పాలేరు బ్యాక్ వాటర్ సమీపంలోని ఎర్రగడ్డతండా వద్ద ఏర్పాటుచేసిన భక్తరామదాసు ప్రాజెక్టులోని మోటర్లు, పంపులు సెప్టెంబర్ 1న వచ్చిన భారీ వర్షాలు, వరదలకు నీటమునిగిన విషయం విదితమే. సుమారు 30 అడుగులపైన ఉన్న ఆపరేటింగ్ సిస్టమ్‌తోపాటు విద్యుత్ సిస్టమ్ కూడా నీట మునిగింది. ఇరిగేషన్ డీఈ బాణాల రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు ఇన్నాళ్లు వీటికి మరమ్మతులు నిర్వహించారు. కాగా, శుక్రవారం డ్రై రన్ సక్సెస్ కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కొద్దిరోజుల్లో నీటిని అందిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

చీడపీడల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఏవో

పంటలను పరిశీలిస్తున్న డీఏవో పుల్లయ్య

ముదిగొండ, అక్టోబర్ 11: పంటల్లో చీడపీడల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని డీఏవో పుల్లయ్య సూచించారు. మండలంలోని గోకినేపల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించి ఆయన.. అక్కడి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఇటీవలి భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. త్వరలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి రైతులు జాగ్రత్తగా ఉంటూ ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని అనానరు. రైతులు వాటిల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకొని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఏవో సరిత, ఏఈవో మౌనిక, రైతులు పాల్గొన్నారు.

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కారేపల్లి, అక్టోబర్ 11: ప్రభుత్వ ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని మండల స్పెషలాఫీసర్ నవీన్‌బాబు అధికారులకు సూచించారు. శుక్రవారం కారేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఐదు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం సంపత్‌కుమార్, వ్యవసాయశాఖ అధికారి బట్టు అశోక్, ఎంపీవో రవిప్రసాద్, సీఈవో బొల్లు హనుమంతరావు, ఏఈవోలు, సీసీలు, సహకార సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ఖమ్మం నగరంలోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు, స్త్రీ/పు, విశ్రాంత ఉద్యోగులు కావలెను. ఇంటి వద్ద ఉంటూ సంపాదించుకునే సువర్ణావకాశం. 9700603643, 7730068211.
NT-338904

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్సెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జమలాపురంలో మహిషాసురమర్దినిగా జగన్మాత

ఎర్రుపాలెం : మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు

సత్తుపల్లిలో..

ఎర్రుపాలెం, అక్టోబర్ 11: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న వేడుకలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ ఉత్సవంలో భాగంగా నిత్య పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇక్కడి మండపంలోని జగన్మాత.. మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సామూహిక చండీహోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా 350 మందికి స్వామివారి అన్నప్రసాదం అందించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కే.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, ముఖ్యఅర్చకులు మురళీమోహన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

అమ్మవారిని దర్శించుకుంటున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

అమ్మవారి మండపాల్లో అన్నదానం

తిరుమలాయపాలెం, అక్టోబర్ 11: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పిండిప్రోలులో శుక్రవారం అమ్మవారి మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు భక్తులు కనకదుర్గమ్మ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

పెనుబల్లి, అక్టోబర్ 11: అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్లూరులోని పుల్లయ్యబంజర వీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ఆయన పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తుమ్మలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం ఉషాచౌదరి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పసుమర్తి చంద్రరావు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల పూజలు..

మధిర, అక్టోబర్ 11: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలకు బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సహా పలువురు నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

కొణిజర్ల : అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

నామా బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం

కొణిజర్ల, అక్టోబర్ 11: మండలంలోని బస్వాపురం గ్రామంలో శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గా అమ్మవారి ఆలయంలో లింగగూడెం గ్రామ మాజీసర్పంచ్ నామా రమేశ్, వెంకయ్య, వెంకటరమణ సోదరులు శుక్రవారం అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, యలమందల మధు, తూము అప్పారావు, మద్దిన్ని భద్రయ్య, వింజం సుగుణమ్మ, చోడవరపు నర్సింహారావు, చల్లా భాస్కర్, రవికుమార్, ఓరుగంటి రవి, సముద్రాల ఎల్లారావు, తాటిపల్లి సతీశ్, భోగిన్ని రాంబాబు, సముద్రాల ఎల్లారావు, పాల్గొన్నారు.

ఒకే గ్రామం నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పది మంది

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రాజులదేవరపాడు యువతీ యువకులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 11: మండలంలోని రాజులదేవరపాడు నుంచి పది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరంతా 2024 డీఎస్సీలో అర్హత పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వీరిలో వెన్నపూస శ్రీనివాసరెడ్డి, వెన్నపూస అప్పిరెడ్డి, వెన్నపూస మధుసూదన్‌రెడ్డి, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, వేమిరెడ్డి రాధారుక్మిణి, దుద్దుకూరు గోపికృష్ణ, దుద్దుకూరు కృష్ణవేణి, పొదిల సాంబయ్య, పొదిల వెంకటనారాయణ, కోమిటి కోటేశ్వరరావు ఉన్నారు. తమ గ్రామం నుంచి ఒకేసారి ఇంత మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రెబ్బవరంలో ఎనిమిది మందికి టీచర్ పోస్టులు

టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన పీఆర్‌టీయూ నాయకులు

వైరారూరల్, అక్టోబర్ 11: మండలంలోని రెబ్బవరం గ్రామంలో ఎనిమిది ఉపాధ్యాయ పోస్టులు సాధించారు. వీరిని శుక్రవారం రెబ్బవరం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు, పీఆర్‌టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. స్కూల్ అసిస్టెంట్‌గా టీ గోపాలరావు, ఎస్జీటీలుగా టీ శిరీష, ఎస్ దివ్య, జీ సుజాత, బత్తుల కవిత, పిట్టల రాము, షేక్ ఖాసీం, ఉష ఉపాధ్యాయ పోస్టులు సాధించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సుభాషిణి

సుభాషిణిని అభినందిస్తున్న రైతుసంఘం నాయకులు

కొణిజర్ల, అక్టోబర్ 11: ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ ఫలితాల్లో మండలంలోని లాలాపురం గ్రామానికి చెందిన శాఖ మూడి సుభాషిణి ఎంపికయ్యారు. సుభాషిణి భర్త చింతనిప్పు కృష్ణారావు, వైరా క్రాంతి జూనియర్ కళాశాల అధ్యాపకుడి పనిచేస్తున్నారు. సుభాషిణిని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, సీఐటీయూ నాయకులు అనుమోలు రామారావు, గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, మండవ బ్రహ్మేశ్వరరావు, చింతనిప్పు సులోచన తదితరులు అభినందించారు.

వంద బెడ్ల ఆసుపత్రి, రింగ్‌రోడ్డు నిర్మించాలని వినతి

బోనకల్లు, అక్టోబర్ 11: బోనకల్లులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానంలో 30 బెడ్ల ఆసుపత్రిని, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రింగ్‌రోడ్డును నిర్మించాలని సీపీఎం నాయకులు కోరారు. బోనకల్లులో శుక్రవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు వినతిపత్రాన్ని అందించారు.

వేధింపుల కేసు నమోదు

రఘునాథపాలెం, అక్టోబర్ 11 : మహిళను వేధిస్తున్న ముగ్గురు వ్యక్తులపై ఖమ్మం టూటౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ తెలిపిన ప్రకారం.. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ మహిళను సహ ఉద్యోగి అయిన దొడ్డపునేని సురేశ్ అనే వ్యక్తి 15రోజుల క్రితం ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడాడు. మరో ఉద్యోగి నున్నా శ్రీకాంత్, మరో వ్యక్తి సత్యకుమార్ సదరు మహిళ గురించి తప్పుగా చెప్పినట్లుగా సురేశ్ ఫోన్‌లో మాట్లాడుతూ చెప్పాడు. దీనిపై ఆవేదన చెందిన మహిళ తాను పనిచేస్తున్న ప్రదేశంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తూ, మానసికంగా హింసిస్తూ పరువుకు భగం కల్పించిన సురేశ్, శ్రీకాంత్, సత్యకుమార్‌పై చర్యల నిమిత్తం మహిళ పోలీసులను ఆశ్రయించింది.

సురేష్ ప్రోత్సాహం అభినందనీయం

మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ నరేశ్‌కుమార్

వైరాటౌన్, అక్టోబర్ 11: పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఎన్ఆర్ఐ కొండబోలు సురేష్ అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని ఖమ్మం అడిషనల్ డీసీపీ ఏ నరేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వైరా గుట్ట బడి పాఠశాలలో ఉపాధ్యాయులు జీవీ సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్య మానవునికి గొప్ప ఆయుధమని, సామాన్యుడిని అసామాన్యుడు, మహానీయుడిగా మార్చేది విద్య అన్నారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బాబు బయ్యన మాట్లాడుతూ ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన దిద్దుపూడి గ్రామానికి చెందిన శ్రీహర్షితకు రూ.5వేలు, సత్తుపల్లికి చెందిన శివభార్గవి మెడిసిన్ చదువుకోసం రూ.35వేలు, బాసరలో చదువుతున్న కేజీ సిరిపురానికి చెందిన కొండూరు శివసాయికి రూ.15వేలు, గొల్లపూడికి చెందిన షేక్ చాందినికు రూ.10వేలు, ఇంజినీరింగ్ చదువుతున్న ఎం.ప్రణయకు రూ.5వేలు, నాగలక్ష్మికి రూ.5వేలు సురేశ్ అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్ రావు, లయన్స్‌క్లబ్ సభ్యులు, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసచారి పాల్గొన్నారు.

లారీ ఓనర్ల సమస్యలను పరిష్కరించాలి

మంత్రిని ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సత్తుపల్లిటౌన్, అక్టోబర్11: వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మండలం గండుగలపల్లిలో సత్తుపల్లి లారీ ఓవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిసి లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. భవిష్యత్‌లో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణంలో జరిగే హనుమాన్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మంత్రి తుమ్మలను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేషన్‌షాపును తనిఖీ చేసిన తహసీల్దార్

రేషన్‌షాపును తనిఖీ చేస్తున్న తహసీల్దార్

వేంసూరు, అక్టోబర్ 11: మండలంలోని కందుకూరు గ్రామంలో గల రేషన్‌షాపును శుక్రవారం తహసీల్దార్ ఎంఏ రాజు తనిఖీ చేశారు. రేషన్‌షాపులోని బియ్యం, పంచదార నిల్వలను పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా కల్పన

రఘునాథపాలెం, అక్టోబర్ 11 : ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా కల్పన నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సీహెచ్ స్వామిని పలు ఆరోపణల నేపథ్యంలో కలెక్టరేట్‌కు సరెండర్ చేశారు. దీంతో ఖమ్మం అర్బన్ ఎలక్షన్ సెల్ విభాగంలో ఎలక్షన్ డీటీగా ఉన్న కల్పనకు ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.

బియ్యం తరలిస్తున్న లారీ పట్టివేత

బోనకల్లు, అక్టోబర్ 11 : బోనకల్లు నుంచి ఆంధ్రా వైపు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని స్థానిక పోలీసులు గురువారం రాత్రి పట్టుకున్నారు. స్థానిక పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం తరలుతున్న విషయాన్ని గుర్తించారు. దీంతో ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

కొణిజర్ల, అక్టోబర్ 11: బతుకమ్మ నిమజ్జన వేడుకలను వీక్షించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్టుకొమ్మను తప్పించబోయి ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మకు తగిలి కింద పడడంతో తీవ్రగాయాల పాలైన ఘటన మండలంలోని తీగలబంజర సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగాపురం గ్రామానికి చెందిన షేక్ జావిద్(17), షేక్ ఖదీర్ ద్విచక్ర వాహనంపై పగిడేరువాగు వైపు వెళ్తుండగా రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న చెట్టుకొమ్మను తప్పించబోయి పడడంతో జావీద్ తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఖమ్మం తరలించారు. జావీద్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు. జావీద్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

ముత్తయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 11: మండలంలోని జల్లేపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేక ముత్తయ్య(60) శుక్రవారం ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ధ్యక్షుడు బాష బోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రవి తదితరులు ముత్తయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నాయకులు తమిర వెంకటరెడ్డి, పోట్ల జగదీశ్, దివ్వెల శ్రీనివాస్, కమర్లపుడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.